తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
05 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# జోష్ తగ్గని జాతర..

## మూడోవ రోజు అదే తాకిడి
## వర్షంతో ఇబ్బంది పడ్డ దుకాణదారులు





**కారేపల్లి, అక్టోబర్ 04 (జనంసాక్షి) :** ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతర మూడోవ రోజు శనివారం జోరుగా సాగుతుంది. జాతరకు జన తాకిడి విపరీతంగా పెరిగింది. రాత్రి సమయంలో జాతర చూడటానికి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలకు వేలాదిగా తరలి వస్తుండటంతో జాతర జనంతో కిక్కిరిసి పోతుంది. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు రేయంబవళ్లు బందోబస్తు నిర్వహిస్తూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా చూస్తున్నారు. వాహానాలను కోటమైసమ్మ ఆర్చీ వద్దనే నిలిపివేసి ట్రాఫిక్‌ను నియంత్రణలో ఉంచారు. వినోధ సాధనాలపై ఎక్కి విహరించటానికి జనం ఎగబడ్డారు.

### వర్షంతో జాతరకు అంతరాయం

శనివారం సాయంత్రం వర్షంతో జాతరలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న దుకాణదారులు ఇబ్బందులు పడ్డారు. జాతరలో తాత్కాలికంగా పరదాలు కట్టి చిరువ్యాపారులు వస్తువులు అమ్మకాలు సాగిస్తున్నారు. వర్షంతో దుకాణంలో వస్తువులు తడిసి పోకుండా కాపాడటానికి అవస్థలు పడ్డారు.

# ఆర్‌ఆర్‌ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

## భూములను కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని 6వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో 'హెచ్ఎండీఏ' ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, అక్టోబర్ 4(జనం సాక్షి):** రీజనల్ రింగ్ రోడ్డులో (ఆర్ఆర్ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, ఆలైన్మెంట్ ను మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని ఈ నెల 6న సిపిఎం ఆధ్వర్యంలో హైదరాబాదులోని హెచ్ఎండీఏ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న "ధర్నా" లో నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి భూములను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బస్వాపురం ప్రాజెక్టు, కాలువలకు, రోడ్లకు పెద్ద ఎత్తున రైతులు భూములు కోల్పోయారని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు ఒక రింగ్ రోడ్డు నుంచి ఇంకో రింగ్ రోడ్డు మధ్యన 40 కిలోమీటర్ల పరిధి ఉండాలని ఉన్న ఎందుకు దానిని అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంత్రుల, ఎమ్మెల్యేల, పెట్టుబడిదారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని విమర్శించారు. 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండ దండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం , రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని, భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 6వ తెదీన నిర్వహిస్తున్న "ధర్నా" లో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ , రైతులు కొండ పెద్ద వెంకటేష్, జక్కుల మల్లేశ్ , కొండ రమేష్, బబ్బురి రాజు, మాకోళ్ల మాకోళ్ల నర్సింహ, రాంపల్లి చంద్రయ్య, కొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ మోటర్ దొంగతనం చేసిన వ్యక్తుల అరెస్టు

## హుజూర్ నగర్ సిఐ జి. చరమందరాజు

**హుజూర్ నగర్, అక్టోబర్ 4 (జనంసాక్షి):** వ్యవసాయ పోలీస్ వద్ద కరెంటు మోటర్ దొంగతనం చేసిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై మోహన్ బాబు లు తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ చరమంద రాజు మాట్లాడుతూ హుజూర్ నగర్ కు చెందిన చలువాది నర్సింహారావు తండ్రి గోపయ్య కు హుజూర్ నగర్ పట్టణ శివారులోని వేపల సింగారం గ్రామానికి వెళ్లే రోడ్డు నందు రెండు ఎకరాల వ్యవసాయ భూమి కలదు. ఆ వ్యవసాయ భూమిలో గత రెండు రోజుల క్రితం 5 హెచ్ పి కరెంట్ మోటర్ పోయినదని చలువాది నరసింహారావు హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నెంబర్ 199/2025 నందు కేసు నమోదు చేశారు. శనివారం సాయంత్రం మఠంపల్లి క్రాస్ రోడ్డు వద్ద హుజూర్ నగర్ ఎస్సై మోహనుబాబు, సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా వాహనాల తనిఖీలలో భాగంగా ఇద్దరు వ్యక్తులు మారుతి సుజికి వ్యాను నెంబర్ టిఎస్ 05 ఈవి 8330 గల వాహనంలో పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా, అనుమానితులను పోలీసులు పట్టుబడి చేసి పోలీసు స్టేషన్ తీసుకొచ్చి విచారించగా వారు గత రెండు రోజులుల క్రితం 5 హెచ్ పి కరెంట్ మోటార్ ని ఇద్దరు కలిసి దొంగలించినట్లు నేరమును ఒప్పుకోనగా వారిని హుజూర్ నగర్ కోర్టు కి రిమాండ్ చేశారు. ఆ నేరస్తుల వివరాలు సంగిశెట్టి నరేష్, తండ్రి సత్యనారాయణ, శ్రీరాముల నాగచారి, తండ్రి ఏడుకొండలు వీరిద్దరి హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామం అని తెలిపారు. ఈ కేసు నందు 5 హెచ్ పి మోటర్ ను, కేసులో ఉపయోగించిన వాహనమును స్వాధీనం చేసుకున్నామన్నారు. మోటార్ విలువ సుమారుగా 10 వేల రూపాయలు కలదు. ఈ నేరస్తులను పట్టుబడి చేసిన ఎస్సై మోహనుబాబు ని, సిబ్బందిని, సీఐ జి. చరమంద రాజు అభినందించారు.

# ఘనంగా ప్రసన్న రత్నాకర్ బాబురావు వర్ధంతి వేడుకలు



**రామన్నపేట, అక్టోబర్ 4 (జనంసాక్షి):** కీర్తి శేషులు వేమవరం ప్రసన్న రత్నాకర్ బాబురావు 22వ వర్ధంతి సందర్భంగా జనంపెల్లి గ్రామంలో వారి కుమారుడు మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు ఆధ్వర్యంలో శనివారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రసన్న రత్నాకర్ బాబురావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. వారి ఆశయ సాధనకు నిరంతరం పనిచేస్తానని సుధీర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, సంగిశెట్టి సుదర్శన్ సింగిల్ విండో డైరెక్టర్ నక్క యాదయ్య నాయకులు చలమల్ల లింగారెడ్డి, బొంత పాండు, పబ్బు వెంకటేష్, సింగం మల్లేశం, నక్క నరేందర్, నక్క మల్లయ్య, సింగం లింగస్వామి, బీరం రాజిరెడ్డి, మెడబోయిన మహేష్, బాతుక నరేష్, కూనూరు నవీన్, బీరం రాంరెడ్డి, నక్క రాములు, రేఖ వెంకన్న, చొప్పరి సైదులు, నక్క రాంనర్సయ్య, బైరు హరికృష్ణ, చలమల్ల శివ, శంకర్ రెడ్డి, ఆగు శ్రీశైలం, అక్కెనపల్లి ఉదయ్, చలమల్ల బిక్షం రెడ్డి, చలమల్ల రవీందర్ రెడ్డి, వంగాల యాదయ్య, చొప్పరి లింగయ్య, పండుగ అయిలయ్య, అక్కెనపల్లి నరసింహ, గట్టు ముత్తయ్య, మెడబోయిన సర్వయ్య, జక్కలు శ్రీశైలం, మెడబోయిన నరేష్, ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సుమిత్ర భాయ్ అంత్యక్రియలు

**హాజరైన మాజీ ఎమ్మెల్సీలు అలుగుబెల్లి, చేరుపల్లి**

**మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి, నల్లమోతు,తిప్పన**



**మిర్యాలగూడ, అక్టోబర్ 4 (జనం సాక్షి )**
సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ అంత్యక్రియలు శనివారం ముగిసాయి.ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృత దేహం ను మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ లు చేరుపల్లి సీతారాములు, అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందూ స్మశాన వాటికలో సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున,ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పారేపల్లి శేఖర్ రావు, ఎండి సలీం, సత్తయ్య, రవి నాయక్,డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, వరలక్ష్మి, సీతారాములు, రెమీడల పరుశురాములు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, అయూబ్, ఏం సిపిఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, టిడిపి నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనుముల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.



**వీరశవర్కర్ దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

# అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర

**భువనగిరి, అక్టోబర్ 4(జనంసాక్షి)**
దుర్గామాత శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. మేల తాళాలతో భాజా భజందులతో డప్పు సప్పులతో కోలాటాలతో స్వామి అమ్మవారి భజన సంకీర్తనలతో భక్తులతో పెద్ద సంఖ్యలో ఊరేగింపు శోభయాత్ర బ్రహ్మాండంగా మహిళలు మంగళహారతులతో అమ్మవారికి స్వాగతం పలికారు. అమ్మవారి రథం ముందు ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం గు మ్మడికాయ మరియు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి, బిజెపి అధ్యక్షులు పట్టణ రత్నాపురం బలరాం, సురేష్ చంద్ర శేఖర్, నరసింహ, శ్రీకాంత్ కామెడీ భరత్ ,సుదగాని అఖిల్ తునికి కళ్యాణ్ ఎలిమినేటి రాకేష్, మణికంఠ బన్నీ దీపక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపును తనిఖీ చేసిన డీఎస్వో



**కారేపల్లి, అక్టోబర్ 04 (జనంసాక్షి) :**
కారేపల్లిలోని రేషన్ షాపులను శనివారం జిల్లా ఫౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ తనిఖీ చేశారు. కారేపల్లి-1,2 షాపులను తనిఖీ చేసిన డీఎస్వో స్టాక్ ను, రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్బంగా డీఎస్వో రేషన్ డీలర్లకు సూచనలు చేశారు. లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం పంపిణి చేయాలన్నారు. స్టాక్ బోర్డు, షాపు సమయాపాలన వేళలు ప్రదర్శించాలని ఆదేశించారు. నెలవారి నిల్వల రిపోర్టును తహసీల్దార్ కార్యాలయంలో అందిచాలన్నారు. డీఎస్వో వెంట సివిల్ సప్లై ఆర్ఐ వీరయ్య రేషన్ డీలర్ మతీన్ తదితరులు ఉన్నారు.



# రాజకీయ చాణిక్యుని కోల్పోవడం దురదృష్టకరం

**మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు**

**అర్పించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, అక్టోబర్ 4( జనంసాక్షి)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన రాజకీయ దురంధరుడు టైగర్ దామోదర్ రెడ్డినీ కోల్పోవడం దురదృష్టకరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అంతక్రియలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, అడ్లురి లక్ష్మణ్, తో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల శామ్యూల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ తో కలిసి ఆయన నివాళులర్పించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చరిత్రలో కాంగ్రెస్ పార్టీ రెపరెపలాడుటలో రామ్రెడ్డి దామోదర్ రెడ్డి కృషి ఆయన పాత్రను మరువలేనిదని, ఆయన మృతి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తీరని లోటు అని తెలిపారు.



# ప్రజా సమస్య పరిష్కరించే వారికి పట్టంకట్టండి

**స్థానిక ఎన్నికలకు సీపీఐ(ఎం) సన్నద్ధం**

**కారేపల్లి, అక్టోబర్04(జనంసాక్షి) :**
ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న వారికే స్థానిక ఎన్నికలలో పట్టం కట్టాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం కారేపల్లిలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అనునిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందన్నారు. గ్రామాల్లో ఆదర్శవంతమైన పాలన సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులతోనే సాధ్యమన్నారు. నీతిగా నిజాయితీగా పనిచేసే వారిని ప్రజలు ఆదరించి గెలిపించుకోవాలనికోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో జరపక పోవటంతో గ్రామాలలో అభివఅద్ధి కుంటుబడిందన్నారు. సింగరేణి మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలతో పాటు 41 గ్రామపంచాయతీలు, 16 ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టుటకు సీపీఐ(ఎం) కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, డివిజన్ కమిటీ సభ్యురాలు కే.ఉమావతి, మండల కమిటీ సభ్యు లు కేశగాని ఉపేందర్, వల్లభనేని మురళి, యనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, జి.వెంకన్న, తేజావత్ చందర్, దాసరి సైదులు, పండగ కొండయ్య, కల్తి రామచంద్రయ్య,కరపటి సీతారామయ్య, రాంజీ, అన్నారపు కఅష్ణ తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిగత విషయాలతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్**



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 4 (జనంసాక్షి):**
కొంతమంది నాయకుల వ్యక్తిగత విషయాలు బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నో విరోచిత ఉద్యమాలు చేసి కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందని అలాంటి పటిష్టమైన, క్రమశిక్షణ కలిగిన బిఆర్ఎస్ పార్టీని స్థానిక ఎన్నికల ముందు కొంతమంది నాయకుల వ్యక్తిగత విషయాలతో బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో వ్యక్తిగత విషయాలకు తావు లేదన్నారు. ఎవరైనా పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేయాలన్నారు. పార్టీ విధివిధానాలకు వ్యతిరేకంగా ఎవరైనా పనిచేస్తే ఎంతటి వారినైనా పార్టీ నుండి సస్పెండ్ చేస్తామన్నారు. ఒక నాయకుడి వ్యక్తిగత లావాదేవీల విషయాలు, ఆ వ్యక్తిపై జరిగిన బహిరంగ దాడికి బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అని చెప్పుకునే ఆ నాయకుడు తనపై మోపిన ఆరోపణలను రుజువు చేసుకోవాలని, ఆరోపణలు రుజువయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీకి యువ నాయకుడికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఒకవేళ ఆ నాయకుడిపై తప్పు రుజువైతే పార్టీ నుండి శాశ్వతంగా సస్పెండ్ చేస్తామన్నారు. సమస్య ఏదైనాప్పటికీ బహిరంగ దాడి అనేది సరైన విధానం కాదన్నారు. బహిరంగ దాడులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి వ్యతిరేకం అన్నారు. ఆ యువ నాయకుడిపై ఆరోపణలు రుజువయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ నుండి తాత్కాలికంగా బహిష్కరిస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఎవరిన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్ పార్టీని ఎవ్వరూ ఏం చేయలేరని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులందరూ బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ రమేష్ నాయక్, వరికుప్పల పాండు, తోటపల్లి శ్రీనివాస్, తోటపల్లి నాని, కొర్ర కోటేష్, చెన్నంపల్లి నాగరాజు, చింతకుంట్ల వెంకటేష్, కేతావత్ పాండు నాయక్, నాని, రాజు, తరుణ్, భీమా నాయక్, రమావత్ రాజు నాయక్, చింటూ, రాజమోని యాదయ్య, మంగ్తనాయక్,నాగరాజుతదితరులు పాల్గొన్నారు.



### పూర్ణాహుతితో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

# కోలాహలంగా శోభాయాత్ర

### మండల కేంద్రమైన కామేపల్లిలోని ఎంపీ సెంటర్లో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలు

**కామేపల్లి,అక్టోబర్4(జనం సాక్షి):** కామేపల్లి మండల కేంద్రంలో శనివారం పూర్ణాహుతితో ముగిశాయి గత 11 రోజులుగా విశేష పూజలు అందుకున్న దుర్గాదేవి వివిధ దేవత రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చింది ప్రతిరోజు భక్తుల విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు అదేవిధంగా మండపాల్లో నిత్యం హెూమాలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్య క్రమాలు భజనలు మహాఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శనివారం ప్రముఖ వేద పండితుడు మహంకాళి రాజశేఖర్ శర్మ నేత్రుత్వంలో కార్యక్రమం వైభవో పేతంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మహం కాళి రామ నర్సయ్య గుప్త వినయ్ కుమార్. పూజల రామకృష్ణ. హనుమంతరావు. కోటగిరి రాము. గాదె సత్యనారాయణ. జక్కుల మనోజ్ స్వర్ణ కుమార్ సాయి. సతీష్. మంజునాథ్. గోవర్ధన్. సుమంత్. నరేష్. రామకృష్ణ. సాగర్. సన్నీ భవాని మాలాధారులు గ్రామస్తులు ప్రజలు ప్రజా ప్రతి నిధులు అనంతరం భక్తులచే ఇటీవల డాక్టరేట్



పొందిన పూజల శివకృష్ణను ఘనంగా సన్మానించి సత్కరించారు. తదితరులు పాల్గొన్నారు.





## పేద విద్యార్థులకు అండగా నిలబడడం దిండిగాల రాజేందర్

**కామేపల్లి,అక్టోబర్ 4(జనం సాక్షి):** తిరుమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరూ పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లు అందజేసి అండగా నిలబడడం అభినందనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దిండిగాల రాజేందర్ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్లకు చెందిన తిరుమల ఫౌండేషన్ అధినేత చల్లా తిరుమల్ రావు తన సంస్థ తరఫున ఇల్లందు పట్టణానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని బత్తుల సాధ్విక కు రాజేందర్ చేతుల మీదుగా లాప్టాప్ ను శనివారం అందజేశారు. అనంతరం ముచ్చర్లకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి రేగళ్ల సందీప్ కు కూడా లాప్టాప్ ను అందజేశారు. పేద విద్యార్థులకు చేయూతను అందించడం పట్ల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేత చల్లా తిరుమలరావు,ప్రతినిధులు నాగరాజు,సాయికుమార్, శ్రీనివాస్. తదితరులు ఆ సమస్త ఫౌండేషన్ చైర్మన్ కు గ్రామ ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు అభినందించి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేద విద్యార్థులను ఆదుకోవాలని అదేవిధంగా గ్రామాలలో అనాధ విద్యార్థులను గుర్తించి అందరికీ చేయూతని ఇచ్చి ఆదుకోవాలని గ్రామ ప్రజలు వివిధ కుల సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్రహం కుమార్ జన్మదిన వేడుకలు

**రామన్నపేట, అక్టోబర్ 4 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసి క్రిస్టియన్ మైనార్టీ సెల్ కన్వీనర్ కొత్తపల్లి అబ్రహం కుమార్ జన్మదిన వేడుకలను శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు బొడ్డు సురేందర్ రావు,ఎండి నాసర్, ఎండి రెహాన్,టెలికాంబోర్డు మాజీ డైరెక్టర్ గోదాసు శ్రీమన్నారాయణ,కోట సుధాకర్, బొడ్డు శంకరయ్య,ఎండి అక్రమ్,ఆముద లక్ష్మణ్, అనంత కుమార్,కొమ్ము శేఖర్, లవణం నరేందర్, కక్కిరేణి రవీందర్, ఎండి అజార్, లవణం సాయి తదితరులు పాల్గొన్నారు.





## దైవ చింతనతో మానసిక ప్రశాంతత: ఎన్వి రమణ

చింతపల్లి, అక్టోబర్ 04(జనం సాక్షి) దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సుప్రీంకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని షిరిడి సాయి మందిరంలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికి మందిరంలో వేద పండితులచే ప్రత్యేక అర్చన చేయించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సాయిబాబాను దర్శించుకోవడం చాలా గొప్ప అనుభూతి కలిగినది ఈ సంస్థానం చాలా అద్భుతంగా నిర్వహిస్తున్నారని ఆలయ ధర్మకర్తలను అభినందించారు. ప్రశాంత వాతావరణంలో బాబా మందిరాన్ని నెలకొల్పడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం మరో షిరిడీగా వెలుగొందుతుందని ముఖ్యంగా చెప్పుకోదగ్గ అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తడకమల్ల శ్రీను, పాల్గొన్నారు..

## చందంపేటలో ఘనంగా దేవి నవరాత్రులు

**ఆట పాటలతో, బతుకమ్మ ఆట లతో అమ్మవారి శోభ యాత్ర, నిమజ్జనం**

**12,07,490 రూ.,, కి అమ్మవారి ఆభరణాలు వేలం**

**చందంపేట అక్టోబర్ 04 జనంసాక్షి** చందంపేట మండల కేంద్రం లో విజయదశమి సందర్భంగా దేవి నవరాత్రులను పురస్కరించుకొని దుర్గా మాత విగ్రహాన్ని పెద్దఏత్తున్న పెట్టి నవరాత్రులు నియమనిష్ఠలతో పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారిని ప్రతిష్టించిన



రోజు దుర్గామాత మాలని గ్రామంలోని యువకులు ముప్పై మందికి పైగా మాలధారణ స్వీకరించి ప్రతిరోజు భజన కార్యక్రమాలు, పూజలు నిర్వహించడం జరిగింది. అదేవిదంగా దుర్గామాత అమ్మవారి మండపం వద్ద పదకొండు రోజులుగా దాతల సహకారం తొ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు అన్నదానం నిర్వహించి ప్రతి రోజు పూజలు నిర్వహించామని ఉత్సవ నిర్వాహకులు తెలియజేసారు. ప్రతి రోజు మహిళలు దాదాపుగా మూడు వందల మందికి పైగా పాల్గొని బతుకమ్మ ఆటలు ఘనంగా నిర్వహించామని తెలియజేసారు. విజయదశమి రోజున జమ్మి కార్యక్రమం అనంతరం అమ్మవారికి నిత్యం పూజలో ఉపయోగించిన ఆభరణాలు అయిన బంగారు ముక్కుపుడక గుద్దేటి శ్రీనయ్య 305000రూ.,, కు వేలంలో చేజక్కించుకొగా, వెండి కలశం, హుండీ, పైసల దండ, మరియు అమ్మవారి పదకొండు అవతారాలలో కట్టించిన చీరలు అన్ని కలిపి మొత్తం పన్నెండు లక్షల ఎడువేల నాలుగు వందల తొంబై రూపాయలకి భారీ మొత్తం లొ పోవడం జరిగిందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఓర్సు యుగేందర్, బచ్చనబోయిన జగదీష్ యాదవ్, జబ్బు శ్రీశైలం అన్నారు. వారు మాట్లాడుతూ తమ చందంపేట గ్రామాన్ని నల్లగొండ జిల్లాలోనే దసరా పండగకి ప్రత్యేక గుర్తింపు వొచ్చే విదంగా కృషి చేస్తామని, ఇందుకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకి, యువకులకి, ఉత్సవ కమిటీ సభ్యులకి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ నక్క యల్లయ్య, సోమాజీ, మల్లయ్య, హరీష్, భాను, దేవేందర్, గిరి, ఈశ్వర్, నర్సింహా, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మా ఓటు మా ఆదివాసీలకే



గుండాల అక్టోబర్ 4 (జనం సాక్షి)బీ గుండాల మండల కేంద్రంలో యాపలగడ్డ పగిడిద్దరాజు గద్దెల ఆవరణంలో జరిగిన ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనేం రమణబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, తుడుందెబ్బ దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, గుండాల జడ్పీటీసీ స్థానం గుండాలలో 95'/. శాతం ఆదివాసి జనాభా ఉన్న ఏజెన్సీలో ప్రాంతంలో ప్రధాన పార్టీలు స్థానికేతర సభ్యులను కేటాయిస్తే ఆదివాసీల ఆగ్రహని చెవిచూడాల్సిందే నని,ఆదివాసి సంఘాల ఐక్యమత్యంతో గిరిజనేతర రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక జడ్పిటిసి ఎన్నికల్లో బరిలోకి రావడం జరుగుతుందని స్పష్టం చేశారు, ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమైన టువంటి గుండాల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నేతలరలకు ప్రధాన పార్టీలు పట్టం కట్టి గుండాలలో ఉన్న నిధులు నిక్షేపాలు దోచుకునే వైపే ప్రయాణం చేస్తున్నాయన్నారు, 1976లో దొడ్డిదారిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు చేసిన ద్రోహం ఎన్నటికీ ఆదివాసి సమాజం మర్చిపోలేదని ఆ ద్రోహాన్ని ఆదివాసులు 50 సంవత్సరాలుగా అనుభవిస్తూనే ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు, గత ప్రభుత్వంలో భారత రాష్ట్ర సమితి(%ఎతీం%) పరిపాలనలో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో హరితహారం పేరుతో ఆదివాసుల పోడు భూముల్ని స్వాధీన పరుచుకొని ఆదివాసి ప్రజల్ని మోసం చేసిందని ఏజెన్సీ డీఎస్సీ లేకుంట నిరుద్యోగులను మోసం చేసిందని, జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపలేదని, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా జీవో నెంబర్ 3 అంశంపై మాట్లాడలేదని,1/70 చట్ట సవరణ అని గతంలో బి.ఆర్.ఎస్ నాయకులు అసెంబ్లీలో మాట్లాడితే గిరిజన శాసనసభ సభ్యులు పక్కనుండి బల్ల గుద్దేరే తప్ప దాని విమర్శించలేరు, ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఇలాంటి గిరిజనేతర రాజకీయ పార్టీలకు ఓటు తోటే బుద్ధి చెబుతామని ఆదివాసి సంఘాలు గిరిజనేతర పార్టీలని హెచ్చరిస్తూ, ఆదివాసి సమాజం స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానికతను కాపాడుకోవడానికి భాగ్యస్వాములై రావాలని స్థానిక ఆదివాసినే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పెండకట్ల మహేందర్, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి ఊకె రామకృష్ణ,మోకాళ్ళ కన్నయ్య, వజ్జ ఎర్రయ్య, జేఏసీ కన్వీనర్ పెండకట్ల నాగరాజు, అరేం సందీప్, జబ్బ, సుదర్శన్, గోగ్గేలా సుధాకర్, పూనేం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల చిత్ర పటాలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు





వేములపల్లి అక్టోబర్ 4 (జనంసాక్షి): మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శీలం శ్రీను తండ్రి ఇటీవల మృతి చెందడం జరిగింది. శనివారం ఆయన స్వగృహం లో నిర్వహించిన దశదినకర్మ, అదేవిధంగా తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షురాలు వల్లపుదాసుపద్మభర్తవల్లపుదాసు వెంకటయ్య దశదినకర్మ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలికాంతరెడ్డి, వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, లో పాల్గొని మృతుల చిత్రపటాలకు పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల (పెద్ద) వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పేరెల్లి నగేష్, కామేపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లా అశోక్, మాతంగి చంటి, దైద గిరి, కోటయ్య, బొంగర్ల సైదులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత రాం రెడ్డి దామోదర్ రెడ్డికి ఘన నివాళి

- రాంరెడ్డి దామోదర్ రెడ్డి లేనిది తెలంగాణ రాష్ట్ర పార్టీకి తీరని అన్యాయం
- నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్



**కామేపల్లి, అక్టోబర్ 4 (జనంసాక్షి):** మాజీ మంత్రివర్యులు, సీనియర్ శాసనసభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాం రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల తో కామేపల్లి మండల మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం నాడు ఘనంగా నివాళులర్పించారు. ఈనెల 1వ తారీఖున మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతూ తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన విషయం విధితమే. శనివారం నాడు తుంగతుర్తి లో అంత్యక్రియలు జరుగుతున్న నేపథ్యంలో కామేపల్లి మండలం నుండి భారీగా వాహనాలతో అభిమానులు కార్యకర్తలు తరలివెళ్లి దివంగత నేతను కడసారి చూపుతో చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఘనంగా అశ్రు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత రా%శీ%రెడ్డి దామోదర్ రెడ్డి లేకపోవడం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి తీరని అన్యాయం జరిగిందని. ముఖ్యంగా మా కామేపల్లి మండల ప్రజలందరకు, వ్యక్తిగతంగా నాకు తీవ్ర వేదన మిగిల్చిందని, మా తోడబుట్టిన సోదరుడు విడిచిపెట్టి వెళ్ళినంతగా బాధాకరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రతి శ్వాస ఊపిరి రాంరెడ్డి కుటుంబానికి అంకితం అని, వారి నుండి చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని,వారి ధైర్యం తెగువ మంచితనం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, తోటకూరి శివయ్య బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు. శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు,నాగండ్ల జగ్గయ్య చల్ల మల్లయ్య, దొడ్డ శ్రీను,భూక్య నాగేంద్ర బాబు,రాంబాబు ప్రసాదు. ప్రతాప్,జలగం వెంకన్న తదితరులు ఉన్నారు.

## కల్లూరులో వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

### మహిళల కోలాటం నృత్యాలు ఆటపాటలతోకోలాహలంగా అమ్మవారి నిమజ్జనం

### శివ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం







**కల్లూరు అక్టోబర్ 04 (జనంసాక్షి)..** కల్లూరు మున్సిపాలిటీ పరిధి లో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు , బతుకమ్మ వేడుకలుఅంగరంగ వైభవంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలోనిర్వహించారు . నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం పట్టణ పరిధిలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవ విగ్రహాలను, బతుకమ్మలను పూలు డిజైనింగ్ క్లాతులు, వివిధ రకాల అలంకరణలతో కలర్ఫుల్ లైటింగ్లతో సుందరంగా అలంకరించి ట్రాక్టర్ పై పురవీధుల్లో భారీగా తరలివచ్చిన మహిళల ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు కోలాటం నృత్యాలు ఆటపాటలతో భాజా భజంత్రీల తో ఘనంగా అమ్మవార్ల విగ్రహాలను బతుకమ్మలను సమీపంలోని చెరువుల్లో కోలాహలంగా నిమజ్జనం చేశారు..కల్లూరు మున్సిపాలిటీ రామనగర్ కాలనీలో బతుకమ్మ దుర్గామాత అమ్మవారి ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు"ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామానగర్ కు చెందిన శరన్నవరాత్రి వేడుకల నిర్వాహ కమిటీ సభ్యులు కుంచాల వీరయ్య,తమ్మిశెట్టి దుర్గారావు, గండికోట శివ కాంగ్రెస్,నాయకులు ఉబ్బన రాంబాబు, మేకల సాంబశివరావు, బొల్లం ఉపేంద్ర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

**శివ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం.....ఘనంగా అమ్మవారి నిమజ్జనం శోభాయాత్ర**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని బొడ్రాయి సెంటర్లో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం ముగిశాయి. అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులు దర్శించుకుని అమ్మవారి అనుగ్రహం కోసం. అర్చకులుమొత్కూరి వెంకట కృష్ణమాచారి ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి హోమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా వందలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం దుర్గామాత అమ్మవారిని బతుకమ్మలను కోలాహలంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బొల్లం రామారావు గౌడ్ , శివ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు నున్న అప్పారావు పి రామాచారి అమ్మిక వెంకటేశ్వరరావు అమ్మిక సత్యం, పెరికలపాటి ప్రసాదరాజు, నల్లని చక్రవర్తుల హేమలత, అమ్మిక జానకి రామారావు, కుసునూరు బాల నాగేశ్వరరావు తిగుళ్ల వెంకటేశ్వరరావు, ఆమ్మిక ధనలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, దేశి రెడ్డి నవ్య రెడ్డి, పొనగళ్ళ సత్యనారాయణ,, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళా లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలి

### మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు

**మిర్యాలగూడ, అక్టోబర్ 4( జనం సాక్షి)** వారసత్వ పాలన అంతం చేసి ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టాలని అందుకు వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించకుండా నిజమైన అభ్యర్థులకే పట్టం కట్టాలని మట్టి మనిషి, వేనేపల్లి పాండురంగారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని ఆలగడపలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి అకాల మరణం చెందితే వారి వారసులకు టికెట్ ఇచ్చి గెలిపించడం న్యాయం కాదన్నారు. ఆనాటి టంగుటూరి అంజయ్య నుండి నేటి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరకు వారసత్వ రాజకీయాల వలన ప్రజాస్వామ్యం చతికిల పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడేందుకు త్వరలో రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నుండే మొదలు కావాలని అందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని అభిప్రాయపడ్డారు. ప్రజల ఇష్టా ఇష్టాలను గుర్తించకుండా గెలుపు పేరుతో డబ్బున్న వారికే టికెట్లు ఇచ్చే అనైతికత విధానాన్ని స్వస్తి చెప్పాలని హితవు పలికారు. ప్రస్తుత ప్రజాపాలనలో ఈ మార్పు తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామాల హరీష్, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, భూపాల్ రెడ్డి, భగత్ కుమార్**

**మండల అధ్యక్ష- కార్యదర్శి బాబయ్య, నరేందర్ రెడ్డి**



**మాడ్గులపల్లి అక్టోబర్ 04 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు భారత రాష్ట్ర సమితి మాడ్గులపల్లి మండల విస్తృతస్థాయి సమావేశాన్ని ఇందుగుల గ్రామంలోని వివిఎన్ గార్డెన్ లో నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష- కార్యదర్శులు పాలుట్ల బాబయ్య, కందిమళ్ళ నరేందర్ రెడ్డిలు తెలిపారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం10 గంటలకు వివిఎన్ గార్డెన్ ఇందుగుల లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా మాడ్గులపల్లి మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ, నల్లగొండ, నాగార్జున సాగర్ ,మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ,కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ కుమార్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. మాడ్గులపల్లి మండలం లోని 28 గ్రామపంచాయతీలు ఆవాస ప్రాంతాలకు చెందిన మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు , భారత రాష్ట్ర సమితి మండల గ్రామ శాఖల కమిటీ సభ్యులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ అనుబంధసంఘాల కార్యకర్తలు కెసిఆర్ అభిమానులు సకాలంలో సమావేశానికి హాజరయి విజయవంతం చేయాలని కోరారు.

# ఈ నెల 6న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 6న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రోగులకు సరైన వైద్యం అందించండి

**పిహెచ్సి తనిఖీ చేసిన ఎడిఎంహెచ్వో**



**బూర్గంపహాడ్ అక్టోబర్ 04 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర పిహెచ్సి ని శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఐ టి డి ఏ. ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సైదులు ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన రోగులకు సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మండలంలో మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాలలోని మహిళలు ఎవరైనా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఐదు నెలలు నిండిన వారికి తప్పనిసరిగా టిఫా స్కానింగ్ చేయించే విధంగా అవగాహన కల్పించాలని ఎడిఎంహెచ్వో డా. సైదులు పీహెచ్సీ డాక్టర్లకు సూచించారు. పీహెచ్సీ ని ఆయన తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరు, పిహెచ్సీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున పీహెచ్సీ పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందున పీహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పీహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని, రోగుల పట్ల మర్యాద పాటించి, వారికి సరైన వైద్య చికిత్సలు, తగినన్ని మందులు అందించాలన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటిం టికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకు నేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియ జేయా లని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పీహెచ్ సి లలో సరిపడా మందులు అందుబాటు లో ఉంచు కొని, మలేరియా డెంగ్యూ మరణాలు సంభవించ కుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యా ధికారి డా. లక్ష్మీ సాహితి, పాయం శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న రూరల్ వాసీ..



**ఖమ్మం రూరల్,అక్టోబర్ 04 (జనంసాక్షి) :** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన యువతి తాళ్లూరి పల్లవి శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్ (%ూ్రూా ాతీఱటఱఎఱఖశ్రీ ఱ్‌వశ్రీశ్రీఱస్త్రవఅఎవ జూతీశస్త్రతీఎఎఱఅస్త్ర ఖంంఱర్ఖత్‌%) విభాగంలో ఆమె ఈ అవార్డును అందుకుంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్లో ప్రధాని యువతలో స్కిల్ డెవలప్మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధానమంత్రి సేతు (%ూవీ-ాజుఖ%) పథకాన్ని రూ.60 వేల కోట్లతో ప్రారంభించారు. దీనిలో భాగంగానే అత్యుత్తమ నైపుణ్యం కనపరిచిన పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. దీనిలో భాగంగానే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్గా ఎన్నికైన తాళ్లూరి పల్లవికి ప్రదాని అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పల్లవి తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజిత ఆనందం వ్యక్తం చేశారు.

### మరుజన్మకు మరో అవకాశం

# అవయవదానం

**సూర్యాపేట (జనంసాక్షి):** ఒక వ్యక్తి అవయవ దానం, మరణానంతరం శరీర దానం చేయడం వలన ప్రాణాపాయం లో ఉన్న వ్యక్తిని బ్రతికించి అతని ద్వారా పునర్జన్మను పొందవచ్చని స్పందన శరీర అవయవదాన సంస్థ నిర్వాహకులు తెలిపారు. శనివారం సూర్యాపేట పట్టణానికి చెందిన విశ్రాంత బ్యాంకు మేనేజర్ యానాల యాదగిరి రెడ్డి,మల్లీశ్వరి ఇరువురు అవయవదాన అంగీకార పత్రాన్ని స్పందన సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా స్పందన అవయవదాన సంస్థ గౌరవాధ్యక్షులు, సామాజికవేత్త గుండా రమేష్, అధ్యక్ష కార్యదర్శులు జి.రమేష్, మిట్టకోల కోటయ్య మాట్లాడుతూ విశాల దృక్పథంతో మరొకరి జీవితంలో వెలుగులు నింపే విశాల హృదయం అభినందనీయమని తెలిపారు.



# మతోన్మాద పాలకవర్గ పార్టీలను ఓడించాలి

**○ ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు**




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రధాన పాలకవర్గ పార్టీలతో పాటు మతోన్మాద శక్తులను ఓడించాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వర రావు అన్నారు. ప్రజాస్వామిక శక్తులను,విప్లవ పార్టీ అభ్యర్థులను, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోటీ చేస్తున్న గ్రామాలలో అత్యధిక ఓట్లతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పార్టీ ఎన్నికల జనరల్ బాడీ సమావేశాన్ని కునుకుంట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కోటేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలను కీలుబొమ్మలుగా చేసుకుంటు న్నారని, వాటికి స్వయం ప్రతిపత్తి కల్పించకుండా, అభివృద్ధి చేయకపోవడం వల్ల ఉపాధి లేక గ్రామాలలో వలసలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ వ్యవస్థకు గ్రామాలు పునాదిగా ఉన్నాయని,ఆ గ్రామాలపై ఆధిపత్యం కోసం స్థానిక సంస్థల ఎన్నికలను కేంద్రంగా చేసుకొని మద్యం,డబ్బులు, కులం, మతం, బంధుప్రీతి పేరుతో గెలవడం కోసం కుట్రలు పన్ను తున్నాయని అన్నారు. వీటిని ప్రజలు తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల, రైతుల, కార్మికుల, నిరుద్యోగుల, ఉద్యోగుల పక్షాన పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజాభివృద్ధిని నిర్లక్ష్యం చేసే రాజకీయ పార్టీలను, మతోన్మాద శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్ టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి సైదులు, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, దాసరి శ్రీనివాస్,పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, ఐఎఫ్ టియు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి,పార్టీ సబ్ డివిజన్ నాయకులు సంజీవరెడ్డి,బొల్లె వెంకన్న, ఎర్ర ఉమేష్, సామేలు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసత్య కథనాలు ప్రచురించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## బిఆర్ఎస్ యువనేత ఇస్లావత్ అభిషేక్ నాయక్



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 4 (జనంసాక్షి):** అధిక వడ్డీలు ఆశ చూపి పలువురి వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశానని ఆధారాలు లేని తప్పుడు కథనాలు ఒక పత్రికలో ప్రచురించిన వారిపై సమగ్రమైన దర్యాప్తును చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ కి ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్ యువ నాయకుడు ఇస్లావత్ అభిషేక్ నాయక్ తెలిపాడు. ప్రామీసరీ నోట్లు, చెక్కులు, బ్యాంకు లావాదేవీలు, మోసం చేశానని ఫిర్యాదులు లాంటి ఎటువంటి ఆధారాలు లేకుండా కావాలనే ఒక పత్రికలో పనిచేసే ముగ్గురు వ్యక్తులు పనిగట్టుకొని కక్షపూరితంగా వ్యవహరించి తనపై బురద జల్లి రాజకీయ అలజడి సృష్టించి తన వ్యక్తిగత స్వేచ్ఛను భంగం కలిగించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒక ప్రధాన ప్రతిపక్ష పార్టీలో పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పాలకుల లోపాలను ఎండగడుతూ అత్యవసరమైన వారికి తన వంతుగా కొంత ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ ఆపద సమయాలలో అండగా ఉంటూ ప్రజల నుండి గుర్తింపు పొందుతున్న నాకు ఎన్నికల సమయాలలో నా స్వేచ్ఛకు, గౌరవానికి భంగం కలిగించిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని ఇటువంటి తప్పుడు కథనాలు మళ్లీ పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపాడు. వారి వెంట మాజీ సర్పంచులు జబ్బు యాదయ్య యాదవ్, గుండెబోయిన లింగం యాదవ్, రమావత్ దీప్లాల్ నాయక్, బలరాం, రమేష్ నాయక్, పెద్దిశెట్టి సత్యనారాయణ, రావుల సత్యనారాయణ, బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.




# బదిలీ అయిన హెూంగార్డులకు సన్మానం

**నేరేడుచర్ల (జనంసాక్షి):** నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తు బదిలీ అయిన హెూంగార్డులను శనివారం ఎస్ఐ రవీందర్ సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజ సేవకు దోహదపడుతుందన్నారు, ఉద్యోగులకు బదిలీ సాధారణమని మెరుగైన సేవలందించినప్పుడు పనిచేసిన అన్నిచోట్ల గుర్తింపు లభిస్తుందని తెలిపారు, బదిలీపై వెళ్లిన హెూంగార్డులు ఏడుకొండలు, శ్రీనివాస్, నాగరాజు, హతిరాం, ఎండి అన్వర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు రాములు, సురేందర్, సిబ్బంది సురేష్ ,నాగరాజు, హనుమ, డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్ లో గల అష్టలక్ష్మి శ్రీ చక్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం దేవి శరన్నవరాత్రుల ముగింపు వేడుకలు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దేవి శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అమ్మవారిని పూల రథం ఊరేగింపు సందర్భంగా ప్రత్యేకంగా దర్శించుకున్న దొడ్డి విద్యాసాగర్ సరిత దంపతులు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

# భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 4 (జనంసాక్షి):** శ్రీ అష్టలక్ష్మి శ్రీ చక్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం దేవి శరన్నవరాత్రుల ముగింపు వేడుకలు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దేవి శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పూల రథంపై ఉంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ప్రత్యేక వాహనం వెంట సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు, కోలాటాల బృందాల నృత్యాలతో ఊరేగింపు వేడుకలు కన్నుల పండుగగా వైభవంగా జరిగాయి. అమ్మవారి ఊరేగింపు వేళ భక్తులు అడుగడుగునా అమ్మవారికి నీరాజనాలు పలికారు. భక్తులు టెంకాయ, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధాన రహదారుల వెంట దారి పొడవునా మహిళలు అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, ప్రసాదాలు పంపిణీ చేశారు. అమ్మవారి ఊరేగింపు వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు పూరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, కోశాధికారి ముచ్చర్ల కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకిశెట్టి శేఖర్, పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, జిన్నం రామ్మూర్తి, నీలా లక్ష్మయ్య, ఆలంపల్లి రాములు, పోలా శంకరయ్య, ఆకుతోట లక్ష్మీనారాయణ, చందా ధనుంజయ, రాచమల్ల నరసింహ, మారం వెంకటేశ్వర్లు, దొడ్డి సుధాకర్, దుండిగళ్ల అశోక్, సముద్రాల వెంకటేశ్వర్లు, నీలా ఉదయశ్రీ, బండారు శ్రీకాంత్, చెట్లపల్లి శ్రీనివాస్, పంపాటి శ్రీధర్, వీరమల్ల వెంకటయ్య, బూరుగు కుమార్, బూరుగు హరిప్రసాద్, ఆలంపల్లి ధనయ్య, దొడ్డి కృష్ణయ్య, పార్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకటేశ్వర్లు, తోట నరసింహ, పూరె నరేష్, మంచికంటి జగన్మోహన్, దుండిగల్ల వెంకటేశ్వర్లు, బూరుగు శ్రీకాంత్, కామిశెట్టి హరీష్, సముద్రాల మహేష్, నీలా విజయ్ పోల శ్రీనివాస్, నీలా ప్రవీణ్ కుమార్, గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



**మునగాల, అక్టోబర్ 4(జనంసాక్షి):** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్నదానం కార్యక్రామాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం దేవాలయ చైర్మెన్ పొలిశెట్టి శ్రీనివాసరావు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయ నూతన కమిటీ ఏర్పడిన తర్వాత ప్రతి శనివారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎందరో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి సహకరించడం సంతోషకరమని అన్నారు.. ఇలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లలో దళితులకు అన్యాయం

**చంద్రుగొండ, అక్టోబర్ 4( జనంసాక్షి ):** చంద్రుగొండ గ్రామపంచాయతీలో దళితులకు రిజర్వేషన్లు అన్యాయం జరిగిందని దళితులు ఆరోపించారు. చంద్రుగొండ గ్రామపంచాయతీలో 14 వార్డులు ఉండగా దళితులు 700 నుంచి 800 కుటుంబాలు ఉన్నాయని ఒక్క వార్డు కూడా దళితులకు కేటాయించలేదని ఇది దళితులను తొక్కి వేయడానికే జరిగిన చర్యగా వారు అభివర్ణించారు. ఈ విషయంలో అధికారులు, ఎన్నికల సంఘం మరొకసారి శాస్త్రీయబద్ధంగా పరిశీలించి రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ చేసినవాళ్లలో తలారి నాగరాజు,మిరియాల మోహన్, ఎల్లంకి బాలకృష్ణ, బడుగు నవీన్, బడుగు సురేష్, బేతి వంశీకృష్ణ, రాయి రాజా, తలారి పవన్ కళ్యాణ్,బడుగు నాగేశ్వరరావు, తాళ్లపల్లి సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెస్సీ అగ్రికల్చర్ ర్యాంకర్‌కు అభినందనలు

**కోదాడ, అక్టోబర్ 4 (జనంసాక్షి):** సెప్టెంబర్ 15వ తేదీ విడుదల చేసిన ఎమ్మెస్సీ అగ్రికల్చర్ ఎంట్రన్స్ లో జాతీయ స్థాయిలో 104వ, ఓ బి సి కేటగిరీలో 49వ ర్యాంకు సాధించిన యమున ను శనివారం గ్రామస్తులు అభినందించారు. అనంతరం బిజేపి రాష్ట్ర నాయకులు కనగాల వెంకట రామయ్య మాట్లాడుతూ విద్యార్ధి యొక్క తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మంచి ర్యాంక్ సాధించిన యమునను అభినందిస్తూ భవిష్యత్ లో తాను చేసేటటువంటి పరిశోధనల ద్వారా పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ , కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలివోలు చిట్టిబాబు, దేవరశెట్టి సత్యనారాయణ, బొల్లు కోటేశ్వర రావు , సజ్జ వెంకటేశ్వరరావు , కనగాల పుల్లారావు, సామా రవీందర్ రెడ్డి గారు, కోటయ్య చౌదరి , యలగందుల నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లే లక్ష్యంగా ముందుకు సాగాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** చట్టసభల్లో ఇక 50శాతం రిజర్వేషన్లే లక్ష్యంగా ముందుకు సాగాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీసీల హక్కులను సాధించుకునేందుకు తమ సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న బీసీల సంక్షేమం కొరకు ప్రభుత్వాలను ఒప్పించి బీసీలకు మేలు కలిగేలా తమ సంఘం కృషి చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లు షెడ్యూలు తొమ్మిదిలో చేర్చకుండా అడ్డుపడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రెండు నాల్కల ధోరణిని బీజేపీ అవలంబిస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి




వెంకటరమణాచారి పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేకు నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి, అక్టోబర్ 04(జనంసాక్షి) :** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతదేహాన్ని కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళ్లు అర్పించారు. కామేపల్లి మండలం పాతలింగాలకు చెందిన రాంరెడ్డి కుటుంబానికి కారేపల్లి మండలంలో బలమైన అనుచర వర్గం ఉంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న పాత కమలాపురం, చీమ్నాతండా, కొత్తకమలాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో రైతు బంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను, నాయకులు వడ్డే అనంతరామయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, తేజావత్ బాబురావు, కొత్త అచ్చయ్య తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న వడ్డే వెంకటేష్.. అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

**మర్రిగూడ, అక్టోబర్ 4 (జనం సాక్షి)** మానవత్వం చాటుకున్న వడ్డే వెంకటేష్... అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత. శనివారం మర్రిగూడ మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి



చెందిన పగిళ్ల నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు. మానసిక వికలాంగుడైన తన కుమారుడు వీల్ చేరులో కూర్చొని తండ్రి తలకొరువును పెట్టడం అక్కడివారిని కంటతడి పెట్టించింది వారి దయనీయ పరిస్థితి చూసి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డే వెంకటేష్ అంత్యక్రియల కోసం 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వీరి వెంట రావుల రాములు, కారింగు నరసింహ, వడ్డె ముత్యాలు,అయితగోని ఉపేందర్, అయిత గొని సురేష్,కుందారపు సత్యం, పగిళ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు...



## ఎస్.ఎస్. డిజిటల్ విజన్ ఫ్లెక్సీ షాప్ ప్రారంభం

**భువనగిరి, అక్టోబర్4(జనం సాక్షి):** భువనగిరి ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఖిలానగర్, బస్టాండ్ పక్కన, నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్.ఎస్. డిజిటల్ విజన్" ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్,ప్రారంభించడం జరిగింది. ఈ షాపులో అన్ని రకాల అత్యాధునిక డిజిటల్, ఫ్లెక్స్ ప్రింటింగ్ సేవలు అందించబడతాయి. నాణ్యత, వేగం, కస్టమర్ సంతృప్తి మా ప్రధాన లక్ష్యాలుఅని యజమాని తెలిపారు.

**అన్ని రకాల ఫ్లెక్సీలు, బ్యానర్లు**

వినైల్ కటింగ్, స్టిక్కర్ ప్రింటింగ్, టీషీర్ట్ ప్రింటింగ్ , బ్రయోచ్ ప్రింటింగ్ , విసిటింగ్ కార్డ్స్ , మరియు అన్నిరకాల డిజైన్లలో ఫోటో ఫ్రేములు అక్రిలిక్ డిజిటల్ ఫోటోగ్రఫీ కస్టమర్లు కోరిన డిజైన్లలో గిఫ్ట్ ఆర్టికల్ చేసి ఇవ్వబడునని షాప్ యజమాని పులి వెంకటేష్ తెలియచేయటం జరిగింది. భువనగిరి పట్టణంలో మొట్టమొదటిసారిగా నూతన టెక్నాలజీ తో కొత్త ప్రింటింగ్ మెషినరీ అని వెంకటేష్ అన్నారు. ఈ షాప్ ప్రారంభోత్సవానికి పట్టన అన్ని రాజకీయ ప్రముఖులు , పెద్దలు మరియు యాదాద్రి భువనగిరి ఫ్లెక్స్ అసోసియేషన్ సభ్యులు వచ్చి పూజలలో పాల్గొని అభినందనలు తెలియచేయటం జరిగింది.

## విద్యార్థులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - పీడీఎస్‌యూ

### చదువులపై కళాశాల బంద్‌తో ప్రభావం

**కారేపల్లి, అక్టోబర్ 04(జనంసాక్షి) :** రాష్ట్రంలోని విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తుందని పీడీఎస్‌యూ జిల్లా



ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ విమర్శించారు. శనివారం కారేపల్లిలో జరిగిన పీడీఎస్‌యూ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీజు రీయింబర్స్మెంట్, ఉపకారవేతనాలు విడుదల చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు. దీంతో కళాశాల యాజమాన్యాలు మరోసారి ఈనెల 6వ తేది నుండి బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. విద్యపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి పీజు రియాంబర్స్‌మెంట్, ఉపకారవేతనాలు బకాయిలు నిదర్శనంగా కనిపిస్తుయన్నారు. విద్యా సమస్యలు వెంటనేపరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు మండల అధ్యక్షుడు సంజయ్, నాయకులు కిషోర్, కోటేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర

### ఆకట్టుకున్న బాణాసంచా

**నేరేడుచర్ల (జనంసాక్షి):** పట్టణంలో శ్రీ విజయ దుర్గ దేవి అమ్మవారి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా దేవి శరన్నవరాత్రులు విశేష పూజలు అందుకున్న విజయదుర్గా దేవి శోభాయాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. 13వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిరోజు అమ్మవారు వివిధ రకాల అవతారాలలో భక్తులకు దర్శనం అందించారు. బతుకమ్మ పండుగ తో పాటు అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు విజేతలకు బహుమతులు అందించారు. శ్రీ నింబ మహాలక్ష్మి సమేత శ్రీ అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు. 6000 మంది భక్త మహాజనులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. శ్రీ సరస్వతి మాత అమ్మవారి సాక్షిగా విద్యార్థులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీర్ఘ సుమంగళి గా దీవించమని అమ్మవారిని కోరుతూ మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేకంగా కుటుంబ సమేతంగా చండీ సప్తశతి హెూమం నిర్వహించారు.



విజయదశమి రోజు రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా జమ్మి చెట్టుకు పుర ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రత్యేక రథంపై అమ్మవారిని ఏర్పాటు చేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో అమ్మవారి శోభాయాత్ర అంగరంగ వైభవంగా పట్టణ వీధులలో నిర్వహించారు. పుర ప్రముఖులు ఆలయ కమిటీ వారు తోడు రాగా భాజా భజంత్రీలతో సన్నాయి మేళలతో డీజే చెప్పులతోభాజా భజంత్రీలతో సన్నాయి మేళలతో డీజే పాటలతో మహిళా మణుల భజనలతో పట్టణ ప్రధాన సెంటర్ వరకు శోభాయాత్ర నిర్వహించారు అనంతరం పట్టణ కని విని ఎరుగని రీతిలో బాణసంచా పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. నాదస్వరం మల్లె పందిరి జపాన్ రింగ్ ఈత చెట్టు స్విచ్చొట్లు అవ్వాయి సువ్వాయి ఆకాశ దీపాలు ఆకాశ దీపాలు వివిధ రకాల మానస భక్తజనులను అలరింపజేశాయి.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి కొనటం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, ఆలయ అర్చకులు మోలుగు శ్రీనివాసచార్యులు కొనతం కృష్ణారెడ్డి గణేష్ రెడ్డి సూరిబాబు రామ్ రెడ్డి శంకర్ రెడ్డి మచ్చ శ్రీను ఆకారపు వెంకటేశ్వర్లు, కట్టా వెంకటరెడ్డి సురకారపు వెంకన్న కంది బండ శ్రీనివాస్ పోలగాని భరత్ గౌడ్, మా శెట్టి మోహన్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, నీల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన సీపీఎం నేతలు

**కారేపల్లి, అక్టోబర్04(జనంసాక్షి) :** ఇల్లందు మండల కార్యాలయంలో పని చేస్తున్న బందల బాలరాజు-సుదీక్ష వివాహం కారేపల్లిలో శనివారం జరిగింది. ఈవివాహానికి సీపీఐ(ఎం) నేతలు హాజరై నూతనవధువరులను ఆశీర్వదించారు. కారేపల్లికి చెందిన బాలరాజు గతంలో వీఆర్‌ఏ గా పని చేసి వీఆర్‌ఏ అసోసియేషన్ జిల్లాసహాయకార్యదర్శిగా పని చేశారు. బాలరాజు వివాహానికి సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, అమరనేని కృష్ణ, తలారి దేవప్రకాశ్, గుర్రం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ సంతోష్, తొగరు శ్రీను, టీఆర్‌ఎస్ నాయకులు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

